కంకర పోసిన రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

రోడ్డు పనుల ఆలస్యంపై నిరసన

ములుగు, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : రోడ్డును తవ్వి కంకర వేసి వదిలివేసిన కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు మంగళవారం రోడ్డుపై బైఠాయించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మూడు నెలల క్రితం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి కంకర పోశాడన్నారు. రోలర్‌తో రోలింగ్ చేయకుండా, రెండు పక్కల మొరం పోయకపోవడంతో వాహనాలు రోడ్డుపై ప్రయాణించే పరిస్థితి లేదని ఆరోపించారు. పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డికి ఫిర్యాదు చేయగా కాంట్రాక్టర్‌కు వత్తాసు పలుకుతూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారన్నారు. అసంపూర్తి రోడ్డు కారణంగా జాకారం నుంచి నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఇంచెంచెర్వుపల్లికి చేరుకోవాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇటీవల పలువురు వాహనదారులు కిందపడి గాయాలపాలైన ఘటనలూ ఉన్నాయన్నారు. కలెక్టర్ స్పందించి రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ ఆర్థిక సాయం

ఏటూరునాగారం, జూన్ 10 : మండలకేంద్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు సమకూర్చిన రూ.17,500 వారికి అందజేశారు. జిల్లా నాయకుడు కాకులమర్రి ప్రదీప్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, తుమ్మ మల్లారెడ్డి, ఖాజా పాషా, తాడూరి రఘు, కాకులమర్రి భాస్కర్‌బాబు, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నర్సయ్య, బాస పుల్లయ్య, ఖలీల్, వావిలాల ముత్తయ్య, మందపల్లి చంద్రం, దేపాక శ్రీరామ్, పర్వతాల ఎల్లయ్య, దడిగల లక్ష్మణ్, ఏంపెళ్లి రాజు, చిప్ప నాగరాజు, కటుకూరి రాళ్ళి, ఆకునూరు యశ్వంత్, బట్టు తిరుపతి, బాస రవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం చెప్పబడును
★ శ్రీమేడారం ఓంశక్తి జ్యోతిషాలయం. విద్య, ఉద్యోగం, విదేశీప్రయాణం, వ్యాపారం, నాగదోషము, నరగోశ ప్రేమించుకున్న వారు దూరం అవటం, ఎన్ని సంబంధాలు వచ్చినా పెళ్లి కుదరకపోవడం, సంతానం లేకపోవడం, భార్య, భర్తల మధ్య కలహాలు రావటం మరియు ఎటువంటి సమస్యలకైన శాశ్వత పరిష్కారం 3 రోజులలో 100% చేయబడును. అన్ని మతాల వారికి జ్యోతిష్యం చెప్పబడును. గురూజీ కోయరాజు : రాజు గారు. సంప్ర: సెల్: 9912280354.
NTW-337017

WANTED
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

CHANGE OF NAME
★I, the undersigned MOHAMMED YOUSUF, S/o MD ISMAIL ZABEEULLAH (New Name), previously called MOHAMMED YOUSUF, S/o ISMAIL (Old Name), and R/o H.No. 11-23-1822, L.B. Nagar Warangal Dist-506002, T.G. India, and solomly declare.
NTW-17694

CHANGE OF NAME
★I, 'MAMIDALA ANNAPOOORNA (Old Name), W/o PRAKASH MAMIDALA R/o H. No. 1-9-965, Postal Colony, Hanamkonda 506001, T.G. Have changed my name from MAMIDALA ANNAPOOORNA to 'MAMIDALA ANNAPURNA (New Name) W/o. MAMIDALA PRAKASH and for all future purposes.
NTW-17693

CHANGE OF NAME
★I, NASREEN FATHIMA HASEEBUNNISA BEGUM, W/o MOHAMMED ABDUL MUBEEN R/o H.No. 3-1-279. Kakatiya Colony, HNK. T.G. Have changed my name to HASEEBUNNISA BEGUM from now on, I will be known as HASEEBUNNISA BEGUM for all purposes.
NTW-6705

పేరు మార్పు
నేను అనగా శ్రీలత .T R/o H.No. 5-8-128, కిషన్‌పురా, నయీంనగర్, హన్మకొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, పిన్-506 001. నా పూర్వపు పేరు అయిన శ్రీలత .T (పాతపేరు) నుండి కుప్పిరాల శ్రీలత (నూతన పేరు) గా మార్చబడుతున్నది. దీని ప్రకారమే ఇక మీదట నా యొక్క రికార్డులలో మరియు లావాదేవీలను ఈ పేరు ప్రకారమే జరుపబడును.

పాస్‌పోర్ట్ పోయినది
నేను, ఎస్. ప్రజ్ఞనా యొక్క పాస్‌పోర్ట్ నెం. V6966236 గల పాస్‌పోర్టు నేను ఇల్లు ఖాళీ చేస్తున్న సమయంలో పోయినది. కావున ఎవరికి అయిన దొరికితే వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెం. 9121564713

WANTED HOSPITAL STAFF
★PHARMACY BOYS (Experienced)
★LAB TECHNICIANS (Experienced)
★COMPUTER OPERATORS & SUPERVISORS
Guardian Hospital, Mulugu 'X' Road, WGL. 12 to 2 PM.
NTW-522

CHANGE OF NAME
★I, DUBAKKA ASHWIN DUTT, R/o. 2-7-109/2, Bus Stand Road, Warangal - Jangoan-506 167, TS. Changed My Name as DUBBAKA ASHWINI DUTT, S/o. Dubbaka Anjaneyulu.
NT-343084

CHANGE OF NAME
★I, ADLURI GEETHA RANI, W/o. Late Adluri Rajeshwar Rao, R/o. H.No. 23-6-194/A/310, Akruthi Avenue, Shyampet, Hunter Road, Hanamakonda, Warangal Urban, TS, Pin-506 001, have Changed My Name from "GEETHA RANI to ADLURI GEETHA RANI" for future purpose.
NT-325286

★I, RESHMA SULTHANA SHAIK (New Name), W/o. Riyaz Pasha Shaik, R/o. 1-24, Pangidi (Vi), Erlapudi (Po), Raghunathapalem (Mdl), Khammam, have Changed My Name from "RESHMA SULTHANA SAYDU" (Old Name) to "RESHMA SULTHANA SHAIK" (New Name) for all future purposes.
NT-336391

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వానకాలం సాగు ప్రణాళిక సిద్ధం

- భూపాలపల్లి జిల్లాలో 2,47,293 హెక్టార్లలో పంటల సాగు
- వరి, పత్తి సాగు వైపే రైతులు మొగ్గు

భూపాలపల్లి రూరల్, జూన్ 10 : వర్షాకాలం సీజన్‌లో రైతులు సాగు చేయబోయే పలు రకాల పంటలపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులు ఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు? విత్తనాలు, ఎరువులు ఎంత మేరకు అవసరమో అధికారులు గణాంకాలు తయారు చేశారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉంచేలా చర్యలు చేపట్టారు.

జిల్లాలో పంటల విస్తీర్ణం..

జిల్లాలో ఈ ఏడాది మొత్తం 2,47,293 హెక్టార్లలో పంటల సాగు అంచనా కాగా, 2,23,375 క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉన్నట్లు అధికారులు ప్రణాళికలో పేర్కొన్నారు. మిర్చి 25,800 హెక్టార్లు, మక్కజొన్న 250 హెక్టార్లు , మిరుప 25,800 హెక్టార్లు, ఆయిల్‌పామ్ 6500 హెక్టార్ల చొప్పున సాగు చేస్తున్నట్లు అంచనా వేశారు. వానకాలం సీజన్‌లో మొత్తం 93,823 పత్తి విత్తనాల సంచులు అవసరమవుతాయని అధికారులు అంచనాకు వచ్చారు.

ఎరువుల అంచనా (మెట్రిక్ టన్నుల్లో)...

జిల్లాలో సాగు చేస్తున్న పంటలకు యూరియా 42,330, డీఏపీ 22,006, పొటాష్ 16,778, కాంప్లెక్స్ 18,777 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని వ్యవసాయ అధికారులు నివేధికలో పేర్కొన్నారు.

ప్రభుత్వానికి నివేదిక పంపించాం..

గత సంవత్సరం వానకాలంలో సాగైన వివిధ పంటల సాగు అంచనాల ఆధారంగా ఈ ఏడాది జిల్లాలో రైతులు మొత్తం2,47,293 హెక్టార్లలో పంటల సాగు చేస్తున్నట్లు అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో ఎక్కువగా రైతులు వరి, పత్తి పంటలను సాగు చేస్తున్నారు. విత్తనాలు విత్తు కోవడానికి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.
– వీరూనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి

రేషన్ పంపిణీ పారదర్శకంగా ఉండాలి

అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

కాటారం, జూన్ 10 : ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా, చౌక ధరల దుకాణాలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని గారెపల్లి, కాటారం, ధన్వాడలో రేషన్ షాపులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. మూడు నెలలకు ఒకేసారి సన్న బియ్యం అందిస్తున్న కార్యక్రమంపై రేషన్ కార్డుదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు అసౌకర్యం కలుగకుండా బియ్యం పంపిణీ చేయాలని అధికారులు, డీలర్లను ఆదేశించారు.

రెవెన్యూ సదస్సుల పరిశీలన

గారెపల్లి రెవెన్యూ సదస్సును మంగళవారం అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. అనంతరం పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. వివిధ భూ సమస్యలపై రైతుల నుంచి గారెపల్లిలో 257, గుమ్మళ్లపల్లిలో 204 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐ వెంకన్న, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి ఉన్నారు.

ధన్వాడలో రేషన్ షాపును తనిఖీచేస్తున్న అడిషనల్ కలెక్టర్

వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

వాజేడు, జూన్ 10 : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో శ్రీకాంత్‌నాయుడు ఆధ్వర్యంలో వర్షా కాలంలో వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందస్తు సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించేందుకు క్లస్టర్ వారీగా బుధవారం నుంచి సమావేశం నిర్వహించాలన్నారు. ఈనెల 11న పేరూరు రైతువేదికలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు మధ్యహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు చెరుకురు రైతువేదికలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. 13న వాజేడు రైతువేదికలో ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు సమావేశం ఉంటుందన్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ పనులపై సమావేశంలో చర్చించారు. ఈజీఎస్ ఏపీవో మాలోత్‌రాజు, ఈసీ సత్యేంద్రకుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి, జూన్ 10 : గ్రామాల్లోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, పల్లె దవాఖానాలను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. కొర్కిశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హుల పేర్లు ఉంటే తొలగించనున్నట్లు తెలిపారు. మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యునిఫామ్స్, నోట్‌బుక్స్ అందించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ లోకిలాల్, డీఎంహెచ్‌వో మధుసూదన్, తహసీల్దార్ సునీత, మండల వైద్యాధికారి నాగరాణి, ఎంఈవో కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, తక్కళ్లపల్లి రాజు, పోలినేని లింగారావు, బండి సుదర్శన్‌గౌడ్, కుమారస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జీఎస్ఆర్

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

చిట్యాల, జూన్ 10 : కిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమేశ్, చిట్యాల ఎస్సై శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను వ్యవసాయ, పోలీసుశాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లో విత్తన ప్యాకెట్లు, రసీదు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం నిషేదం విధించిన బీటీ-3 విత్తనాలను విక్రయించినా, సాగు చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవో రమణకుమార్ పాల్గొన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

గణపురం, మే 10 : రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. మంగళవారం మండలంలోని కర్కపల్లిలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న రెవెన్యూ అవగాహన సదస్సును ఆయన ఆకస్మికి తనిఖీ చేసి మాట్లాడారు. సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయా అశోక్‌రెడ్డి, ఆర్ఐ రహీమొద్దీన్ పాషా, సర్వేయర్ నిరంజన్ పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

వెంకటాపూర్, జూన్ 10 : రామప్ప దేవాలయాన్ని మంగళవారం 2024 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్‌ల బృందం సందర్శించింది. డాక్టర్ మర్రి చన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐదుగురు ఐఏఎస్‌లు రుద్రేశ్వరస్వామికి పూజలు చేశారు. దేవాలయ విశిష్టత, శిల్పకళను గైడ్ గోరంటాల విజయ్‌కుమార్ ద్వారా తెలుసుకున్నారు. ఐఏఎస్‌లు సౌరబ్‌శర్మ, సలోని చాడ్రా, హర్ష్‌చౌందరి, కారోలిన్ చింగ్తిఅన్మవి, కొయ్యడ ప్రణయ్‌కుమార్ ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. వారి వెంట టూరిజం అధికారులు సూర్యకిరణ్, ఆలయ ఈవో, పూజారులున్నారు.

ఉద్యాన పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలి

ఏటూరునాగారం, జూన్ 10 : ఉద్యాన పంటల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఆ శాఖ అధికారి సంజీవరావు అన్నారు. మండలంలోని శంకరాజుపల్లిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన రైతులకు ఉద్యాన పంటల సాగు, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలపై అవగాహన కల్పించారు. ఉద్యాన పంటలు, అంతర మిశ్రమ పంటల సాగు, ఆయిల్ పామ్ తోటలకు రాయితీ, పోడు పట్టాలు ఉన్న గిరిజన రైతులకు కల్పిం చనున్న ఇందిర సౌర గిరి జలవికాసం పథకం, దీనికి సంబంధించిన రాయితీలను వివరించారు. సమావేశంలో ఏటూరునాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిది దుగ్గి అఖిల్, ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి రోహిత్, రైతులు విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, జాడి సత్యనారాయణ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమానా

ములుగురూరల్, జూన్ 10 : ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన వాహన తనిఖీలో ఇటీవల 126 మంది మద్యం సేవించి పట్టుబడ్డారని ఎస్సై వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు వాహనదారులను జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎదుట హాజరుపర్చగా వారికి రూ.1,59,200 జరిమానగా విధించినట్లు చెప్పారు. మరో ఆరుగురు వ్యక్తులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు జరిమానా విధించారన్నారు.

భోజన తయారీలో నాణ్యత పాటించాలి

ములుగురూరల్, జూన్ 10 : మధ్యాహ్న భోజన తయారీలో సిబ్బంది నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డీఈవో పాణిని అన్నారు. మంగళవారం వంట కార్మికులకు నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. మెనూ ఆధారంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రుచికరమైన భోజనాన్ని తయారు చేసి విద్యార్థులకు అందించాలన్నారు. డీసీఈబీ కార్యదర్శి సూర్యనారాయణ, కో ఆర్డినేటర్లు రాజు, సాంబయ్య, రమాదేవి, ఎంఈవో తిరుపతి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాసరెడ్డి

తాడ్వాయి, జూన్ 10 : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగలేదంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నాయకులు బహిరంగ చర్చకు వస్తే నిరూపిస్తామని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. మండలంలోని కాటాపురంలో మంగళవారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పార్టీలను చూడకుండా అర్హులకు మాత్రమే ఇండ్లు, పథకాలను అందించినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే పేదల కళలను నిజం చేస్తామని నమ్మబలికి ఇప్పుడు విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ములుగుకు చెందిన ఓ నాయకుడు మేడారం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుంటే పట్టుకుని సీజ్ చేయడంతో సదరు అధికారిని బదిలీ చేయించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కాగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, మాజీ కో-ఆప్షన్ మెంబర్ దిలావర్‌ఖాన్, మాజీ ఎంపీటీసీ నర్సింగరావు, మాజీ సర్పంచులు నర్సింహులు, గౌరమ్మ, నాయకులు రమేశ్, నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, వహీద్, లాలయ్య, భిక్షపతి, రజాక్, కృష్ణ, శోభన్, తిరుపతి, వెంకటేశ్, రాంబాబు, వెంకన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

ఆరోగ్యకర పిల్లలతోనే దేశ భవిష్యత్తు

భూపాలపల్లి రూరల్, జూన్ 10 : ఆరోగ్యకరమైన పిల్లలే రేపు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తారని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లాలోని 28 కాంప్లెక్స్ హెచ్ఎంలు, మధ్యాహ్న భోజన వంట మనుషులకు ఒకరోజు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం డీఈవో రాజేందర్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో నిర్వహించగా ఆమె హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో విద్య కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరం జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన మొదటి ఐదుగురు విద్యార్థులకు ప్రత్యేక బహుమతి ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక సమన్వయ కర్త సామల రమేశ్, క్వాలిటీ కో-ఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ పాల్గొన్నారు. అలాగే 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమంపై విస్తృత ప్రచార ర్యాలీలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం కార్యక్రమంపై సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. అంగన్‌డాడీ కేంద్రాల పనితీరు, పిల్లల నమోదు, కార్యక్రమ ప్రచారంపై చర్చించారు. జూన్ 10 నుంచి 17 వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమంపై ర్యాలు తీయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, మహదేవపూర్ సీడీపీవో రాధిక పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుపై జర్నలిస్టుల నిరసన

ములుగు, జూన్ 10 (నమస్తే తెలంగాణ) / కృష్ణకాలనీ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం ములుగు కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ తీసి అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వాలు జర్నలిస్టుల హక్కులను కాలరాయడం సరికాదన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తారని, ప్రశ్నించే గొంతులపై ప్రభుత్వాలు కక్షసాధింపు చర్యలు మానుకోవాలని కోరారు.

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న విజయ్‌రామ్‌నాయక్

అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలి

ములుగురూరల్, జూన్ 10 : మండలంలోని మదనపల్లి గ్రామ నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ పోరిక విజయ్‌రామ్‌నాయక్ ఎంపీడీవో రామకృష్ణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు కాంగ్రెస్‌కు చెందిన వారికే ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో లబ్ధిదారులను గుర్తించడంలో కమిటీ విఫలమైందని ఆరోపించారు. ఇండ్లు కాలిపోయిన వారికి, వరదలకు ఇండ్లు కొట్టుకుపోయిన వారికి, 40 ఏండ్ల నుంచి అద్దెకు ఉంటున్న వారిని విస్మరించారన్నారు. కమిటీ ఇచ్చిన లిస్టు ఫైనల్ కాకుండా అధికారులు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్‌తో పాటు మంత్రి సీతక్క చదువుకున్న గ్రామంలో 14 ఇండ్లు మంజూరు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. మంత్రి, ఎంపీ స్పందించి గ్రామానికి 80ఇండ్లను మంజూరు చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట పోలబోయిన చంటి, భూక్యా రాహుల్, చిలపాక ఆనంద్, బలుగూరి కల్యాణ్, అజ్మీరా వినోద్, బంక ప్రభాకర్, బలుగురి విజయ్, పవన్, భూక్యా రవి, పోరిక నాగరాజు, మూడు రాజు, ప్రశాంత్, చిరంజీవి, ప్రభాస్ పాల్గొన్నారు.

నేడు ములుగులో మంత్రుల పర్యటన

ములుగురూరల్, జూన్ 10 : రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క బుధవారం(నేడు) ములుగు మండలంలో పర్యటించనున్నారు. ఇంచర్ల గ్రామంలో ఇందిరమ్మ కాలనీ ప్రారంభించి ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించనున్నారు. మధ్యాహ్నం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చేరుకొని భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొననున్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా రెండు గ్రామాల్లో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీలు

మంగపేట/ వాజేడు, జూన్ 10 : మంగపేట మండలకేంద్రంలోని మూడు షాపులు, వాజేడు మండలం చెరుకురు, ధర్మవరం తదితర గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాల్లో మంగళవారం టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్, ఏవోలు చేరాలు ముంజ మహేశ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా తనిఖీలు నిర్వహించారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల అమ్మకాల బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, నిల్వలను పరిశీలించి యజమానులకు సూచనలు చేశారు. నకిలీ విత్తనాలు, మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు. తనిఖీల్లో ట్రైనీ ఎస్సై శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి హరీశ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

మంగపేట, జూన్ 10 : మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు, రాజుపేట మాజీ ఎంపీటీసీ కొమరం ధనలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశార